ANDHRA JYOTI, VIJAYAWADA Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం ★★★ Telephones : 74212, 74343

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక నెలకు	5-40	6-00
మూడు నెలలకు	16-20	18-00
ఆరు నెలలకు	31-40	35-00
సంవత్సరానికి	62-80	70-00

సర్క్యులేషన్ మేనేజర్,
'ఆంధ్రజ్యోతి' పో. బా. నెం.712 — విజయవాడ-10.

సంపుటి 14
సంచిక 260

విజయవాడ, మార్చి 26, 1974 మంగళవారం

4 పేజీలు
18 పైసలు

123202

సంపూర్ణ ఆరోగ్యంపొందండి
వరముల బలహీనతకు, తక్కువ కట్టుటకు, శీఘ్ర స్కలనమునకు, ప్రత్యేక మందులకు చికిత్స చేయబడును.
పెండ్లముందు-పెండ్లితర్వాతవంధ్రదించండి
డా॥ రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు.
[గవర్నమెంటు రిజిస్టర్డ్]
గాంధీనగరం-అలంకార్ టాకీస్ ఎదుట-విజయవాడ-3. ఫోన్ : 74653
సంప్రతించువేళలు : ఉ॥ 8 నుండి రాత్రి 9-30 వరకు
| ఆదివారం అస్వస్థత పనిచేయును |

బీహార్ అసెంబ్లీలో కమ్యూనిస్టు, జనసంఘం సభ్యుల ముష్టియుద్ధం

పాట్నా, మార్చి 25— బీహార్ శాసన సభను 1వ నిమిషానేవు డిప్యూటీ స్పీకర్ శ్రీ ఖతూరి అహ్మద్ వాయిదావేసిన వెంటనే ఆ సెంబ్లీలోని కమ్యూనిస్టు జనసంఘం సభ్యుల మధ్య ముష్టియుద్ధం జరిగింది.

కమ్యూనిస్టు, జనసంఘం సభ్యులుయుద్ధ ఉద్రేకపూరిత వాగ్వివాదంద్వారా డిప్యూటీ స్పీకరు సభను ఇంతకు పూర్వం వాయిదా వేశారు.

జనసంఘం సభ్యుడు జనార్దనతివారీ మాట్లాడుతూ లెవ్వీలర్ అరెస్టుపై ప్రభుత్వం ప్రకటనచేయాలని కోరారు. ఈ వాదనను పెద్దముంది సమర్థించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రితో సంప్రతించగలనని ఆర్థిక మంత్రి అన్నారు.

ఇంతలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ దత్తరామానందమిశ్రా ఎరువుల విషయంపై ప్రశ్నించగా, జనసంఘం సభ్యుడు శ్రీ లాల్‌ముని సవాల్ చేశారు. అటువంటి రుజువు ముఖ్యమంత్రి వద్ద వుంటే సభవారి ముందుంచాలి. లేకపోతే సభ్యులకు తప్పుడు సమాచారం అందించినందుకు క్షమాపణ చెప్పుకోవాలి అని ఆయన అన్నాడు.

బీహార్ సోషలిస్టుపార్టీ చైర్మన్ అరెస్టు

పాట్నా రైల్వే స్టేషన్ సమీపంలో 144 సెక్షన్ విధించినందుకు బీహార్ సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రామానంద తివారిని, మరొక 25 మందిని అరెస్టు చేశారు.

అబుల్ గఫూర్ మంత్రివర్గం వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ అధికార పక్షానికి వ్యతిరేకంగా శ్రీ తివారి నాయకత్వాన సంయుక్త జన సంగ్రామ సమితి ఉద్యమం నిర్వహిస్తోంది.

కేంద్ర మంత్రి శ్రీ మిశ్రా ప్రకటన

గఫూర్ మంత్రివర్గం తక్కువగా వ్యవహరించింది. అవినీతిపరులను తొలగించవలసిన అవసరంలేదని కేంద్ర మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా అన్నారు.

బీహార్ అల్లర్లకు విదేశ శక్తుల ప్రోత్సాహంవున్నదని అన్నారు. ప్రస్తుతం పరిస్థితి ప్రమాదకరంగా అదుపులోవున్నదని అన్నారు.

లోకం తీరు



"ఏప్రిల్ ఒకటినుంచి రైళ్ళలో మామూలు తరగతినే రెండో తరగతి అనుకోవలసుంటుందన్నారు. ఏప్రిల్ ఫూల్ జోక్ కాబోలు."



బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో పార్లమెంటరీ ప్రతినిధిబృంద సభ్యులు మొన్న న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకున్నప్పటి ఫొటో

మధ్యప్రదేశ్ నాయకత్వం మార్పుకు ఆందోళన

80 మంది కాంగ్రెసు లెజిస్లేటర్ల సుముఖత : ప్రధానితో ప్రత్యేకవర్గం నాయకుని చర్చ

న్యూఢిల్లీ, మార్చి 25— మధ్యప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వం మారాలని కోరే లెజిస్లేటర్లు తమ అభిప్రాయాలు ప్రధానికి వివరించినట్లు మధ్యప్రదేశ్ ప్రత్యేకవర్గం నాయకుడు శ్రీ గోవిందనారాయణ్ చెప్పినట్లు తెలిసింది.

శ్రీ శుక్ల నేడు ప్రధానితో అరగంటసేపు మధ్యప్రదేశ్ రాజకీయ పరిస్థితి గురించి చర్చించారు.

రాష్ట్ర నాయకత్వంలో మార్పు తీసుకురావడానికి గల కారణాలను తాను ప్రధానికి వివరించానని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ నాకు మరోకరికి ముఖ్యమంత్రిగా నియమించాలని 80 మందికి పైగా కాంగ్రెసు లెజిస్లేటర్లు కోరుతున్నట్లు లోగడ నుంచి వస్తున్న వార్తలు తెలియజేస్తున్నాయి.

నడికూడి - బీబీనగర్ రైలు మార్గం నిర్మాణం

ఈ ఏడాది చేపట్టనున్నట్లు కేంద్రమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25— నడికూడి-బీబీనగర్ రైల్వేమార్గం నిర్మాణాన్ని 1974-75 లో చేపట్టనున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల మంత్రులు సమాధ్య శ్రీ వి. విశ్వనాథస్వామి వ్రాసిన లేఖకు సంపిన సమాధానంలో కేంద్రమంత్రి ఈ విషయం వెల్లడించారు.

గుంటూరు - మాచెర్ల మీటర్ గేజ్ మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చే కార్యక్రమాన్ని కూడా అదే సంవత్సరం ప్రారంభించనున్నట్లు శ్రీ మిశ్రా చెప్పారు.

ఆంధ్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలోని గిరిజన ప్రాంతాల నుంచి అభివృద్ధి చేయాలని, బైలదిల్లా-విశాఖపట్నం, కొత్తవలసల మధ్య రైలు మార్గాన్ని నిర్మించాలన్న వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాధ్య చేసిన ప్రతిపాదన ఆర్థికంగా ప్రయోజనకరం కాదని మంత్రి అభిప్రాయపడ్డారు.

ఈ విషయంలో మంత్రిని ఒప్పించడానికి ప్రయత్నించాలని సమాధ్యలు కోరుతున్నారు.

ఆహారధాన్యాల పంపిణీ విధానం కొనసాగింపు

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 25— ఇండియాలో ప్రజలందరి యథేచ్ఛగా తిండిగింజలు లభ్యమయ్యేలా తన దృఢాభిప్రాయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ వ్యక్తంచేశారు. పబ్లిక్ పంపిణీ వ్యవస్థ భవిష్యత్తు గురించి ఇటీవల జరిగిన వాదోపవాదాలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ చవాన్ ఈ ప్రకటన చేశారు.

శ్రీ చవాన్ ఇక్కడి వర్తకుల విలేకరులతో మాట్లాడుతూ, పబ్లిక్ పంపిణీ అధికం చేయడం ప్రధానంగా ఆహార ధాన్యాల నిల్వలపై ఆధారపడి వుందంటే అయన చెప్పాడు.

ఎమెర్జెన్సీలో పట్టణ జనాభా మాత్రమే కాక గ్రామీణ పేద ప్రజలు కూడా ఆహారధాన్యాలు పొందగలిగారని ప్రభుత్వం తీర్చవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

పట్టణ కేంద్రాలలో ఆహారధాన్యాల పంపిణీపై రెండు రకాల అభిప్రాయాలు కలవని. ఇప్పటివరకు మొత్తం పట్టణ జనాభాకు ఆహారధాన్యాలు పప్పులు చేయాలని కొందరు సూచిస్తున్నారని, సమాజంలోని దుర్బల వర్గాలకు మాత్రమే ఆహారధాన్యాల పంపిణీ పరిమితం చేయాలని మరికొందరు కోరుతున్నారని శ్రీ చవాన్ చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్య సేకరణ విధానంపై తన అభిప్రాయాన్ని పిల్లలిండ దానికి విరోధిస్తూ, ధాన్య సేకరణ విస్తృతంగా జరిపి అధిక మొత్తాలలో ఆహారధాన్యాలను నిల్వ చేయాలిగనుక్కుడే సమీక్షిస్తున్న ఆహార విధానం ఏదైనా సవరించ వలసిందని శ్రీ చవాన్ అన్న

1974 మార్చి 26 మంగళవారం	1974 మార్చి 27 బుధవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర చైత్ర శుద్ధ తదియ రా॥ 2-07 అశ్విని రా॥ 5-09 వర్జ్యం మ॥ 1-08లకు రా॥ 2-37 లకు	శ్రీ ఆనంద నామ సంవత్సర చైత్ర శుద్ధ చవితి రా॥ 12-57 భరణి. రా॥ 4-49 వర్జ్యం మ॥ 4-26 నుంచి 5-59 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ప్రమాద సూచనలు

"బలమైన ప్రతిపక్షం లేకపోవడమే నేడు భారతీయ ప్రజాస్వామ్యాన్ని ఎదుర్కొంటున్న తీవ్రమైన రుగ్మత" అని 1951 లో "న్యూయార్క్ టైమ్స్" వ్రాసింది.

బలమైన ప్రతిపక్షముంటే అసెంబ్లీలలోను, పార్లమెంటులోను గవర్నర్ల, లేదా రాష్ట్రపతి ప్రసంగాలను అస్తుతగలదం, వారిపై షెరావ్‌లకు యత్నించడమేనని మన దేశంలో కొన్ని ప్రతిపక్షాలు భావిస్తున్నవేమో తెలియదు.

ఇటీవల మన పార్లమెంటులోను, అసెంబ్లీలలోను జరుగుతున్న లోచనీయమైన సంఘటనలను పరిశీలిస్తే, ఈ అభిప్రాయమే కలుగుతుంది.

కిందటి నెలలో పార్లమెంటు సమావేశాల ప్రారంభం రోజున రాష్ట్రపతినే షెరావ్ చేయడానికి కొన్ని వామపక్షాలు ప్రయత్నించాయి. ఆయన ప్రసంగానికి అవి అడుగడుగున అడ్డు తగలడానికి యత్నించాయి.

ఆ మధ్య మహారాష్ట్ర శాసనసభ సంయుక్త సమావేశంలో గవర్నర్ నవాబ్ అలీయావర్ జంగ్ ప్రసంగిస్తుండగా, కొందరు ప్రతిపక్ష సభ్యులు చాలా రభస చేశారు. తుదకు గవర్నర్ నిర్ణీత మార్గాన కాకుండా మరొక మార్గాన నిష్క్రమించవలసి వచ్చింది.

ఇంతకంటె ఘోరమైనది కిందటివారం యు. పి. శాసనసభలోనో జరిగిన సంఘటన. గవర్నర్ అక్బర్ అలీఖాన్ ప్రసంగిస్తుండగా ఆయన ప్రసంగం ప్రతిని కొందరు లాక్కున్నారు. అంతటితో వూరుకోకుండా, ఆయనను బట్టబయలు చేశారు; ఆయనపై పేపరు వెయిట్లు విసరగా, ఆయనకు దెబ్బకూడా తగిలింది. ఇటీవల జరిగిన యు. పి. అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నో మోసాలు జరిగినవని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారనుకోండి.

నిజమే పోతే, మొన్న ఒంన్సా అసెంబ్లీలో కూడా తక్కువ జరగలేదు. గవర్నర్ శ్రీ జట్టి మాట్లాడుతుండగా, ప్రతిపక్ష సభ్యులు ఆయనకు తీవ్రమైన అంతరాయాలు కలిగించారు. అంతే కాదు — ఈ అంతరాయాలను ప్రోత్సహించడానికి, నిరోధించడానికి జరిగిన ప్రయత్నాలలో అధికార, ప్రతిపక్షాలవారు కొట్టుకోవడం కూడా జరిగింది. గవర్నర్‌పై అత్యాచారం జరపడానికి — ఆయనపై కుర్చీని విసరడానికి కూడా — ఒక సభ్యుడు ప్రయత్నించాడు. తుదకు ఆయన తన ప్రసంగాన్ని కొనసాగించలేకపోయేసరికి, ఆయన తన ప్రసంగాన్ని పూర్తిచేసినట్టే పరిగణించాలని స్పీకర్ రూలింగ్ ఇవ్వవలసి వచ్చింది.

ఇక బీహార్‌లో సరేసరి. పాట్నాలో అసెంబ్లీ వద్ద విద్యార్థులు మున్నెన్నడు కనివిని ఎరుగని దౌర్జన్యాలు చేశారు. శాసనసభ్యులు పెక్కుమంది దూషణాభిమానాలకు గురికావలసివచ్చింది. ఆ మధ్య కేరళ గవర్నర్‌నుకూడా ఘెరావ్ చేయడానికి ప్రయత్నం జరిగింది.

ఇట్టి అవాంఛనీయమైన సంఘటనలు ఇటీవల మన ప్రజాస్వామ్యానికి జీవనాడులైన పార్లమెంటరీ సంస్థలలో తరచుగా జరుగుతున్నాయి

నేడు మనదేశాన్ని కొన్ని తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నమాట నిజమే. ముఖ్యంగా ఏనిత్య జీవితావశ్యక వస్తువును కొనబోయినా తీవ్రమైన కొరత. అరకొరాన్ని అంటుకున్న ధరలు, ఈ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి సత్వరమైన-స్పష్టమైన ఫలితాలు కనిపించకపోవడం-ఎవరికైనా ఆందోళన, నిరాశ, నిస్పృహ కలిగించే విషయాలే.

అయితే, గవర్నర్లపై అత్యాచారాలు జరపడంవల్లనేమి, వారిపై షెరావులు వెయిట్లు, కుర్చీలు విసరడంవల్లనేమి ఈ సమస్యలు పరిష్కారం కావు. ఇలా అయితే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎలా పనిచేయడంకష్టం. ఆ వ్యవస్థను అంగీకరించిన తరువాత-దాని సంప్రదాయాలను, నిబంధనలను రూపొందించి, పార్లమెంటరీ సంస్థలలోకి వెళ్ళిన తరువాత-దానిని గౌరవించాలి; దాని సంప్రదాయాలను హృదయపూర్వకంగా పాటించాలి.

ప్రమాదకర బద్ధమైన ప్రవర్తన ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైనట్టిది. అసెంబ్లీలను, వీధులను వ్యత్యాసం లేకపోతే, ఇక ప్రజాస్వామ్యం మనిచేయదేమో.

ముఖ్యంగా ఇటీవల యు.పి., ఒరిస్సాలో జరిగిన సంఘటనలకు కారణం ఎన్నికలలో ఓటమిపట్ల కొన్ని ప్రతిపక్షాలకు కలిగిన నిరాశానిస్పృహలే నమనం నిర్వివాదం. ఎన్నికలలో జరిగిన అక్రమాలను అన్ని పక్షాలు మనస్ఫూర్తిగా అంగీకరించడమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష.

"ఇది ఓటర్ల తీర్పు. దీన్ని మేము గౌరవిస్తాము" అని 1950 లో ఆస్ట్రేలియా పార్లమెంటు ఎన్నికలలో ఓడిపోయిన అప్పటి ప్రధాని, లేబర్‌పార్టీ నాయకుడు అయిన డోనెఘ్ ఛీస్లీ అన్న మాటలు ఏ ప్రజాస్వామిక దేశంలోనైనా అన్ని రాజకీయ పక్షాలకు శిరోధార్యమైనవి.

మోడరన్ బేకరీస్ ఉత్పత్తిచేసే రొట్టెలతీరు

పార్లమెంటుకమిటీ ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 25— ప్రభుత్వ రంగానికి చెందిన మోడరన్ బేకరీ సంస్థ విక్రయించే రొట్టెలో దోషయుతమైన పదార్థాలు వున్నందున పార్లమెంటు కమిటీ ఆందోళన వ్యక్తంచేసింది.

ప్రభుత్వ సంస్థలు పనిచేస్తున్న తీరు తెన్నులను పరిశీలించడానికి నియమించిన ఈ కమిటీ తన 47వ నివేదికలో అలా ఆందోళన వ్యక్తం చేసింది.

సమగ్రమైన, పౌష్టికమైన రొట్టెను మార్కెటు విక్రయించడానికి వీలుగా పదార్థాల పరీక్షకు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కంపెనీకి కమిటీ సిఫారసు చేసింది.

సుస్థిరశాంతికి రష్యా, అమెరికా కృషి: మాస్కోలో కిసింజర్ చర్చలు

మాస్కో, మార్చి 25— సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్‌తో సంప్రదింపులకు అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ నిన్న ఇక్కడకు చేరారు.

లియోనిడ్ బ్రెజ్నేవ్‌తో పాటు సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో స్వాగతం చెప్పారు.

ప్రపంచంలో శాంతిస్థాపనకు రష్యా, అమెరికాలు కృషి తీవ్రతరం చేయవలసి వున్నదని హెన్రీ కిసింజర్ పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

పెక్కు అంశాల విషయంలో పురోభివృద్ధి సాధన తన సంప్రతింపుల లక్ష్యమని అన్నారు.

అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బ్రెజ్నేవ్‌ల సంప్రతింపుల ఫలితంగా అమెరికా, రష్యా సంబంధాలు మెరుగుపడినవని, వారిని మరింతగా మెరుగుపరచడం తన సందర్శన లక్ష్యమని కిసింజర్ అన్నారు. రష్యా, అమెరికాల మధ్య సత్సంబంధాలు ప్రపంచంలో శాంతి బాల మరుకు అవసరమని అయన పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

పశ్చిమ జర్మనీలో ప్రెసిడెంట్ నిక్సన్, సోవియట్ వారి నాయకుడు బ్రెజ్నేవ్‌లో చర్చలు జరపవచ్చునని అమెరికా అధికారులు అన్నారు. ఉభయదేశాల నాయకుల సమావేశం గురించి కూడా కిసింజర్‌రష్యన్ నాయకులతో చర్చిస్తారు.

ఉభయ దేశాల మధ్య వాణిజ్యం గురించి కూడా చర్చలు జరుగగలవని కిసింజర్ అన్నారు. అమెరికాలోని సోవియట్ రాయబారి అనాటోలీ డోబ్రినిన్ కూడా కిసింజర్‌తో కలసి ఒకే విమానంలో వచ్చారు.

పెక్కు లక్ష్యంపై ఒకే రాకెట్‌ద్వారా అణ్వస్త్రాలను ఎదుర్కొనే అయుధాలపై అమెరికా విధించడం గురించి కిసింజర్ రష్యన్ నాయకులతో చర్చిస్తారు.

రెండుదేశాల అణ్వస్త్రాలకు కోత గురించి అందరూవేసే మార్గాన్ని రూపొందించడం, తదనంతర క్రమంగా అణ్వస్త్రాలను తగ్గించడం గురించి కూడా కిసింజర్ చర్చిస్తారు.

కీలక అయుధాల పరిమితిపై జనీవాలో జరుగుతున్న సంప్రతింపులలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగింపుకు మాస్కో చర్చలలో ప్రయత్నించడం జరగవచ్చునని అమెరికాలో సోవియట్ రాయబారి డోబ్రినిన్ అన్నారు.

జర్మన్ నాయకులతో చర్చలు

అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ బాన్‌లో జర్మన్ నాయకులతో మూడుగంటల సేపు చర్చలు జరిపారు.

చాన్సలర్ విల్లీ బ్రాంట్‌తోను, విదేశాంగ మంత్రి వాల్టర్ స్కీల్‌తోను కిసింజర్ చర్చలు జరిపారు.

అమెరికా, యూరప్ దేశాలమధ్య మరింత సంప్రదింపులు జరగవలసి వున్నదని కిసింజర్ అన్నారు. అర్జెంటీనా నాయకులు చేసిన మూడు పిల్లి కిసింజర్ హర్షం ప్రకటించారు.

బ్రెజ్నేవ్ - కిసింజర్ చర్చలు ప్రారంభం

మాస్కో, మార్చి 25— అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బ్రెజ్నేవ్‌ల సంప్రతింపులు ఫలితంగా అమెరికా, రష్యా సంబంధాలు మెరుగుపడినవని, వాటిని మరింతగా మెరుగుపరచడం తన సందర్శన లక్ష్యమని కిసింజర్ అన్నారు. రష్యా, అమెరికాల మధ్య సత్సంబంధాలు ప్రపంచంలో శాంతి బాల మరుకు అవసరమని అయన పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికో కూడా సంప్రతింపులలో పాల్గొంటున్నట్టు టాస్ వార్తాసంస్థ తెలిపింది.

హెన్రీ కిసింజర్ నిన్న మాస్కో వచ్చారు.

ఈ ఏడాది విదేశాలకు పంచదార ఎగుమతి

ఎంత జరగాలో ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు లోకసభలో మంత్రి శ్రీ ఫకరుద్దీన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 25— ఈ సంవత్సరం ఎంత పంచదార ఎగుమతి చేయాలన్న సమస్య ప్రస్తుతం పరిశీలనలో కలదని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ నేడు లోకసభలో ప్రకటించారు.

ప్రపంచమంతటా త్వరలో పంచదారకు కొరత ఏర్పడగలదన్న వార్తలు వినవస్తున్న దృష్ట్యా ఎగుమతులకుగల అవకాశాల గురించి శ్రీ నీకోరీ లక్ష్మణ్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"ఉత్పత్తి అవకాశాలు, అవసరాలు, వర్తమాన అంతర్జాతీయ ధరలను పరిగణనలోకి తీసికొని ఈ సంవత్సరం ఎగుమతి చేసే పంచదార ఎంతో ప్రభుత్వం త్వరలో నిర్ణయిస్తుంది.

భిక్షుక గృహాలలో వసతి

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా నగరాలలోని పేవ్‌మెంట్లమీద జీవించగల నిరాశ్రయులకు నీడలేదు. కనుక భిక్షుక గృహాలలో వారికి వసతి కల్పించడం జరుగదని పునరావాస శాఖ మంత్రి నేడు లోకసభలో ప్రకటించారు.

హాల్దియా రేవు

హాల్దియా రేవులో ఇనుప అదిరాన్ని ఓడలకు ఎగుమతి చేయడానికి నెట్టింపరు. అక్కడి నాటికి సిద్ధంకాలేవు కనుక ఈ సంవత్సరాంతానికి రేవు పని ప్రారంభించగలదని ప్రభుత్వం భావిస్తున్నట్టు నౌకారవాణా శాఖ ఉప మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ నేడు లోకసభలో ప్రకటించారు.

పంచదార పరిశ్రమ జాతీయకరణ సమస్య

పంచదార పరిశ్రమను జాతీయంచేసే సమస్యపై పరిశీలన జరిపిన భారత కమిషన్ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

వర్తమాన ఆర్థిక పరిస్థితి, పరిశ్రమల పరిస్థితి, వాటి యాజమాన్యం మున్నగు సమస్యలను పరిశీలి దవలసి వుంటుందని వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. పి. దౌత్యా లోకసభలో ప్రకటించారు.

పాకిస్తాన్‌లో బస్సు ప్రమాదం: 32 మంది మరణం

ఇస్లామాబాద్, మార్చి 25— పాకిస్తాన్ వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో మార్చి 24 వ తేదీన ఒక కొండమలుపుగుండా పడుతున్న ఒక బస్సు లోయలోకి దూసుకుపోగా 32 మంది దుర్మరణంచెందారు.

పాకిస్తాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఇది అత్యంత ఘోరమైనది. పెషావర్‌కు ఉత్తరంగా, సుమారు 110 కిలోమీటర్ల దూరంలో వున్న మలాకాండ్ పట్టణం నుంచి ఈ బస్సు కొండదిగుతూ ఒక పెద్ద పలుపుతాడు ప్రమాదానికి లోనైనట్టు పోలీసులు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ విద్యుదీకరణ

సహకార సంస్థలకు రెండు లక్షల బుణం

న్యూఢిల్లీ, మార్చి 25—ఆంధ్రప్రదేశ్‌లో రెండు నూతన గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల నిర్మాణ కార్యక్రమాల నుండు అనుసరాలుగాను ఒక్కొక్కదానికి అదనపు రూపాయల చొప్పున బుణ సహాయం మంజూరు అయింది.

అయిన ప్రదేశాలకు రాష్ట్రంలో గ్రామీణ విద్యుదీకరణ పథకం తుంపిటిన సహకార గ్రామీణ విద్యుత్ సరఫరా సంస్థ [illegible] గ్రామీణ విద్యుత్ సరఫరా సంస్థలు ఈ బుణం మంజూరు అయింది.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పటిష్టతకు తోడ్పాటు

తెలుగు సాంస్కృతికోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 25— ప్రజాస్వామ్యపటిష్టంచేయడంలో ఎదుర్కొనవలసిన సవాళ్ళను అశాంతి పరిస్థితి ప్రజాస్వామ్యం బలహీనతను దోహదకారి కావచ్చునని అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ముఖ్యమంత్రి నేడు ఇక్కడి ఉగాది పండుగ సందర్భంగా ఏర్పాటైన తెలుగు సాంస్కృతికోత్సవాలను ప్రారంభిస్తూ ప్రస్తుత అశాంతి పరిస్థితి ప్రజాస్వామ్యం బలహీనతను దోహదకారి కావచ్చునని అన్నారు.

రాష్ట్ర విభజనకోసం కొనసాగిన రెండు ఉద్యమాల వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం వాటిల్లిందని అయన పేర్కొన్నారు. రాష్ట్రం ప్రగతి పథంలో పురోగమించడానికి జరిగే కృషికి అన్ని విధాల తోడ్పడాలని అయన కోరారు.

గడచిన సంవత్సరాలలో తెలుగు భాషను ప్రోత్సహించడానికి తగినంతగా కృషి జరగకపోవడం విచారకరం అని ముఖ్యమంత్రి అన్నారు.

ఉగాది పండుగ జరుపుకుని జాలూకా స్థాయి వరకు తెలుగు భాషలో పరిపాలన వ్యవహారాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది అని, ఆ ప్రకారం నేటినుంచి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్ర చరిత్రలో ఇది చిరస్మరణీయమైన అధ్యాయమని పేర్కొన్నారు.

భాష సర్వదా ఒక సంపదగా శక్తిగా వుంటుంది అని అన్నారు. తెలుగు భాషాభివృద్ధి ప్రజల మధ్య సమైక్యత పెంపొందడానికి తోడ్పడుతుంది అని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు

కాదు కేవలం ఒక దాక్షిణాత్యభాషగా అని అయన వ్యక్తంచేయగా రాష్ట్రంలోని ఇతర భాషలు కూడా ఇతోధికంగా అభివృద్ధి చెందాలని కోరుకొంటున్నాను అని అన్నారు. ఆ పథంగా జరగడం తనకు అభిలషణీయం అని అన్నారు.

వరంగల్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించగా భాషా ప్రముఖ్త రాష్ట్రాల ఏర్పాటుల కారణాల గురించి ప్రస్తావించి ప్రజల భాష పాలనా వ్యవహారాలు కొనసాగించాలన్నదే వాటి లక్ష్యం అని అన్నారు

ఎరిపాలా భాషగా తెలుగుకు ప్రవేశపెట్టడంలో ఇంతవరకు అలస్యం జరిగినప్పటికీ అకోర్కె ఈ రోజుకి ఈ విధంగా నెరవేరుతున్నందుకు తాను ఎంతో ఆనందిస్తున్నానని వచ్చే వత్సరంలో రాష్ట్రంలో తెలుగుభాష మరింత బలాన్ని పుంజుకోగలదన్న ఆ భావాన్ని వ్యక్తం చేశారు

రాష్ట్ర హోంశాఖ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే ప్రభుత్వం తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించి తరువాత దానిని ఇంగ్లీషులో కొనసాగిస్తూ అధిక భాషలవల్ల దేశసంస్కృతి భాషా సంప్రదాయాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది అని అన్నారు.

శ్రీ ఎక్బోటే తరువాత సదాశివరావు ఏర్పాటైన గ్రంథముల చిత్రపటాల ప్రదర్శనాన్ని ప్రారంభించారు.

సభలో విద్యాశాఖమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు మాట్లాడుతూ 1976 వ సంవత్సరం ఉగాదినుంచి రాష్ట్రంలోని పరిపాలన ప్రభుత్వ స్థాయిలో అధికారభాషగా తెలుగును ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మాజీ శాసనసభ్యుడు శ్రీ వాడాల గోపాలకృష్ణయ్య అధ్యక్షతన అయిదుగురు సభ్యులతో అధికార భాషా సంఘాన్ని ఇటీవల నియమించింది.

శ్రీ వి. పి. రామారావు వందన సమర్పణ చేశారు

తొలుత అధికారభాషా సంఘ అధ్యక్షులు శ్రీ వాడాల గోపాలకృష్ణయ్య సంఘసభ్యులను పరిచయం చేశారు

శ్రీ ఎస్. భగవాన్‌దాస్ ప్రెస్ సెక్రటరీ మాట్లాడుతూ సభుత్వ పరిపాలన అవసరాలకు తగినట్లుగా తగు చర్యలు తీసుకోవలసి వుంటుందని హామీయిచ్చారు

ఉపముఖ్యమంత్రి ప్రభృతులకు రామపత్రి ప్రదానం

అఖిలభారత తెలుగు సాంస్కృతికోత్సవాల ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధికార నివాసం గ్రేస్‌లాడ్జ్‌లో జరిగిన సభలో ముఖ్యమంత్రి వెంగళరావు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డికి, పార్లమెంటు సభ్యులు డాక్టర్ జి. ఎస్. పేర్లా ఇతర కేంద్ర మాజీ మంత్రి శ్రీ వి. ఎస్. మూర్తికి, కమ్యూనిస్టు నాయకులు శ్రీ వంకాయల సత్యనారాయణకు, ఎం. ఎస్. కార్యదర్శి శ్రీ టి. హనుమగ్రీవాచారికి, అధికార ప్రముఖులకు తాంబూలాలు ఇచ్చారు.

స్వయం కాకాని వెంకటరత్నానికి జరిపారాకరించడానికి ఉద్దేశించిన తాంబూలాన్ని అయన మనస్ఫూర్తిగా స్వీకరించారు

ముఖ్యమంత్రి వద్దనుంచి విన్న తరువాత ప్రముఖులకు స్వీకరించిన ప్రముఖులకు తమ తమ చింతనను తెలియజేశారు. ముఖ్యమంత్రి డి. పి. శేషావతారం వున్నారు.

రంజీఫైనల్స్‌లో కర్ణాటక ఆధిక్యత

బెంగుళూరు, మార్చి 25— ఇక్కడి జరుగుతున్న రంజీట్రోఫీ ఫైనల్స్‌లో నేడు మూడవ రోజున ఆట ముగిసే సమయానికి కర్ణాటక జట్టు ఏడు వికెట్ల నష్టానికి 197 పరుగులు చేసి, రాజస్థాన్‌పై 297 పరుగుల అధిక్యత సంపాదించింది.

జయప్రకాష్ 51 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు.

కాకినాడలో జూనియర్ డాక్టర్ల పికెటింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మార్చి 25— ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రివద్ద సివిల్ సర్జన్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లను విధులకు హాజరుకాకుండా నిరోధించేందుకు జూనియర్ డాక్టర్లు మొన్న ఉదయం ఎనిమిది గంటల నుంచి రెండు గంటలవరకు పికెటింగ్ జరిపారు.

అత్యవసర కేసులు మాత్రమే చూడవలసిన అనుమతించారు.

జూనియర్ డాక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. రవీంద్ర ఆంధ్రప్రదేశ్. జూనియర్ డాక్టర్ల సమ్మెలో హైదరాబాద్ నిజామియా ఆసుపత్రిలోని పోలీసుల అనుచితవైఖరిని ఖండించారు. ప్రభుత్వం తమ ఆందోళనను అణచలేదని అయన హెచ్చరించారు.

డాక్టర్ ఎ. నాగరాయుడు అధ్యక్షతన 24 వ తేదీన జరిగిన జూనియర్ డాక్టర్ల సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీర్మానాలు చేశారు.

ప్రభుత్వం, జూనియర్ డాక్టర్ల మధ్య జరిగే చర్చలలో వైద్య సరీసృపం డైరెక్టరు హోదాకలదాడం. ప్రభుత్వం రెండు, మూడు రోజులలో సమస్యలు పరిష్కారం చూపనట్లయితే ఆందోళన తీవ్రతరం చేయాలని తీర్మానించింది సమ్మెవల్ల సామాన్యుడి, సహకారాలు అందజేస్తున్న వివిధ వైద్య రంగాలలో విద్యార్థులకు సంఘం కృతజ్ఞతలు తెలియచేసింది.

విద్యామంత్రికి ప్రభుత్వ కాలేజి టీచర్ల వినతి

ఆంధ్ర, తెలంగాణా ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘ అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీయుతులు వి. చిన్నకొండారెడ్డి ఎం. రామచంద్రరావు, ఎం. వి. సుబ్బారెడ్డి, ఎ. రామయ్య ఇటీవల రాష్ట్ర విద్యా మంత్రి, విద్యాశాఖ కార్యదర్శిని కలుసుకొని, తాత్కాలిక అసిస్టెంట్ లెక్చరర్లు, తీసివేస్తోంటు, ట్యూటర్ల సర్వీసులను క్రమబద్ధం చేయాలనీ ఇంటర్మీడియట్ విద్యలో తప్పనిసరి చేయవలసిందిగా కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

పోరీనులకు సగము బహుమతి

ఇటీవల జరిగిన అంతర్జాతీయ వారిని పట్టుకుని చేసుకు పెట్టారంలో పాల్గొని కృషి జరిపిన మూడవ బహుమతి పరుగులకు 50 రూపాయలు సగము బహుమతి ప్రకటించారు.

విదేశీ సమ్యం స్వాధీనం

కాకినాడ కస్టమ్స్ కస్టమ్స్ శ్రీ [illegible] సుబ్బారావు పర్యవేక్షణలో అధికారులు శ్రీ డి. మీనాక్షిరావు, శ్రీ కె. జె. డాక్టర్, శ్రీ ఎస్. కృష్ణారావు శ్రీ ఎస్. పి. ఎస్ కృష్ణ ఇక్కడి ఒకలారీ గిడ్డంగినుంచి 6230 రూపాయలు విలువ చేసే విదేశీ స్కాచ్ విస్కీ పట్టుకున్నారు.

ఇండియా-బంగ్లాల స్నేహ సంబంధాలు

రాష్ట్రపతి, ప్రధాని సందేశాలు

న్యూఢిల్లీ, మార్చి 25— బంగ్లాదేశ్ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ శుభాకాంక్షలను తెలియచేస్తూ సందేశాలు పంపించారు.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యదినం చరిత్రలో ఒక మైలురాయి వంటిదని, ఆ సంఘటనతో సంబంధం కలిగి వున్నందుకు గర్వపడుతున్నామని, వచ్చే సంవత్సరాలలో ఉభయ దేశాల మధ్య స్నేహం మరింత పటిష్టం కాగలదన్న విశ్వాసాన్ని రాష్ట్రపతి తమ సందేశంలో పేర్కొన్నారు.

ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌కు ప్రధాని శ్రీమతి గాంధి పంపించిన సందేశంలో, ఉభయదేశాల మధ్య సన్నిహిత స్నేహానికి ఎంతో విలువ యిస్తున్నట్టు తెలియజేశారు.

పాట్నాలో భూప్రకంపనం

పాట్నా, మార్చి 25— మొదటిసారి కంటె రెండవసారి మరింత తీవ్రంగా అర్ధరాత్రికి భూకంపం రాగలదన్న వదంతి వ్యాపించడంతో పాట్నా నగరంలో విన్న ప్రజలు భయాందోళనలకు గురైనారు.

కర్ఫ్యూను కూడా లెక్కచేయకుండా అన్ని ప్రాంతాలలో ప్రజలు రోడ్లమీదకు వచ్చేశారు.

అంతకుముందురాత్రి 3-45 గంటలకు భూమి స్వల్పంగా కంపించింది.

[illegible] లో మరింత తీవ్రంగా వచ్చి నివాసగృహాలు కంపించింది.

రాష్ట్రపతి పాలన

ఉత్తరప్రదేశ్‌లో ఆర్డినెన్సు జారీ

లక్నో, మార్చి 25— ఉత్తరప్రదేశ్ రాష్ట్రపతి పాలనకు సంబంధించిన ఆర్డినెన్సు ఒకటి నేడు జారీ అయింది. ఆర్డినెన్సు ప్రకారం రాష్ట్ర శాసనసభ రద్దు అయింది. రాష్ట్ర శాసనసభ్యుల అధికారాలు, విధులు పార్లమెంటుకు బదిలీ అయ్యాయి.

జుడిషియరీ కమిటీకి టేప్స్ అప్పగింత

నిక్సన్ సంసిద్ధత

వాషింగ్టన్, మార్చి 25— అధ్యక్ష పదవికి రాజీనామా చేయడం జరుగుతున్న జుడిషియరీ కమిటీకి మొత్తం 42 వాటర్‌గేట్ టేప్స్‌నుగాను, వాటిలో కొన్నింటినైనా ప్రెసిడెంట్ నిక్సన్ అప్పగించడానికి సిద్ధంగా వున్నట్టు తెలుస్తున్నది.

పట్టుదలకుపోతే అభిశంసనకు గురికావలసివస్తుందని సెనెట్‌లో రిపబ్లికన్ నాయకుడు పరిగణించడం సభ్యులు సంగళవారంనాడు ప్రెసిడెంట్ లాయరును హెచ్చరించిన పదితరంగా రిపబ్లికన్ నిక్సన్‌లో హృదయ పరివర్తన కలిగినట్టు తెలుస్తున్నది.

శ్రీమతి గాంధికి భుట్టో ఆహ్వానం

పాక్‌లో పర్యటించాలని

న్యూఢిల్లీ మార్చి 23— తమ దేశంలో సర్వజట్ పర్యటనకు రావలసిందిగా ప్రధాని శ్రీమతి గాంధిని ఆహ్వానించినట్టు పాకిస్తాన్ ప్రధాని జె. ఎ. భుట్టో నేడు తెలియజేశారు.

పాక్ రేడియోను ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ ఏప్రిల్ అయిదున ఢిల్లీలో జరుగనున్న ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల త్రైపాక్షిక సమావేశం అనంతరం తమ ఇద్దరి మధ్య సమావేశం మరింత అవసరమని అయన అన్నారు.

మనిషి ఆయుర్దాయాన్ని పెంచగల దివ్యౌషధం

టొరంటో, మార్చి 23— మనిషి గుండె యౌవనపర్వటి పైంటిమైలు పరిధిని తగ్గించే దివ్యౌషధాన్ని తయారు చేస్తున్నారు. ఆ దివ్యౌషధ సేవనంవల్ల ఆయుర్దాయాన్ని రెండు వందల సంవత్సరాలకు పెంచవచ్చునని అంటున్నారు.

జరాయువులకు శరీర ఉష్ణోగ్రతను అవసరమే వున్నదని ఫ్రెంచ్ శాస్త్రజ్ఞుల తేలింపు పరిశోధన బృందం వారుకుడు ప్రొఫెసర్ బర్నెట్ రొచెట్టర్లే అన్నారు.

"వృద్ధాప్య లక్షణాలు అవహించడాన్ని తగ్గించగలిగితే వృద్ధాప్యానికి, వ్యాధులకు గల సంబంధాన్ని నిరోధించగలం" పద్నాలుగు అయన అన్నారు.

శరీర ఉష్ణోగ్రతను 98.6 డిగ్రీల నుంచి 81 డిగ్రీలకు తగ్గించగలిగితే మనుషులు 200 సంవత్సరాల వరకు జీవించవచ్చునని ఆ పరిశోధకులు అన్నారు.

శరీర ఉష్ణోగ్రతను 98.6 డిగ్రీల నుంచి 81 డిగ్రీలకు తగ్గించగలిగితే వృద్ధాప్యాన్ని తగ్గించవచ్చు. అంటే డిగ్రీలు తగ్గితే పంద సంవత్సరాలు పెంచవచ్చు. 12 డిగ్రీలు తగ్గించగలిగితే అయుర్దాయాన్ని 200 సంవత్సరాలకు పెంచవచ్చు.

మానవుల శరీర ఉష్ణోగ్రతను తగ్గించి నిలకడగా వుంచగల మందును ఇంకా పరిశోధనగానలేదు. ఇప్పుడు జరుపుతున్న ప్రయోగాలద్వారా అలాంటి ఔషధాన్ని కనుగొనడం సాధ్యమని తమ పరిశోధన బృందం తెలియజేస్తున్నది.

అమెరికన్ మహాకవి

రాబర్ట్ ఫ్రాస్ట్ కవితా వైశిష్ట్యం

[నేడు విశ్వ విఖ్యాత అమెరికన్ కవి రాబర్ట్ ఫ్రాస్ట్ శతజయంతి సందర్భంలో ఆ మహాకవి జీవితం, కవితా తత్వం గురించిన ఈ వ్యాసం చరిత్రాత్మకంగా వుంటుంది—ఎడిటర్.]

రవీంద్ర కవీంద్రుడనికలె రాబర్ట్ ఫ్రాస్ జాతీయ మహాకవి. అమెరికాకు అనధికార అధికారికవి. అమెరికాలో కవులకు లభించే గౌరవ మర్యాదలన్నీ పొందినవారు. నేడు మాకు దొరికే సాహిత్య బహుమతి తయారు దరిదాపులకు వస్తుంది. కాని, చివరకు అది అందనిది కాదు. ఇండుకు కారణాలను ఎవరు గాని స్పష్టంగా చెప్పలేదు గా

ఆకాశవాణి, విజయవాడ

ఫారం&హోం యూనిటుకు ఒక పారం రేడియో టిస్కోరు (జూనియర్ సెక్రటరీ సర్వీస్ క్లాసు-II)- నాన్-మినిస్టీరియల్ కావలెను. జీతము: రు. 235-15 340-20-480 అ-ైన మామూలు అలవెన్సులు. ఉద్యోగము తాత్కాలికమైనది అయితే కొనసాగబడవచ్చును. అర్హతలు: ముఖ్యమైనవి: i) అగ్రికల్చరీలో డిగ్రీ, ii) అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుగా కనీసం రెండు సంవత్సరముల అనుభవము లేదా దానికి సమానమైన ఉద్యోగము; లేదా అగ్రికల్చరలో డిప్లొమా లేదా కనీసం ఆరు సంవత్సరములు గ్రామసేవక్ లేదా విలేజ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ లేదా దానికి సమానమైన ఉద్యోగముతో విలేజ్ లెవల్ వర్కరు(గ్రామసేవక్)గా రెండు సంవత్సరములు అనుభవము. (ii) తెలుగు భాషలో ధారాళ జ్ఞానం కలిగినది: డ్రాఫ్ట్ టెక్నిక్స్‌లో కొంత అనుభవము. వయస్సు 40 సం॥లు మరియు అలోవు. (షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిలో 5 సం॥లు సడలింపులుండును)

ఈ ఉద్యోగమునకు దరఖాస్తు చేయుదారు ఈ ప్రకటన మీ సమీపంలో వున్న ఎంపాయిమెంటు ఎక్స్ఛేంజీవారి దృష్టికి తీసుకు వెళ్ళి తమ పేరు రిజిష్టరు చేయించుకొనవలెను. వయస్సు, అర్హతలు మరియు అనుభవము వగైరాలకు సంబంధించిన పూర్తి వివరములు ఇస్తూ సాదాకాగితముపై దరఖాస్తులు, స్టేట్ డైరెక్టర్, ఆలిండియా రేడియో, విజయవాడ-10 వారికి 21-4-74 తేదీ నాటికి లేదా అంతవుగాని చేరునట్లు పంపాలి దరఖాస్తులతోపాటు వయస్సు, అర్హతలు వగైరాలకు సంబంధించిన సర్టిఫికెట్లు అటెస్టెడ్ కాపీలు జతపరిచి పంపాలి

ప్రభుత్వ ఆఫీసులలో లేదా ఇతర ప్రభుత్వ యాజమాన్య సంస్థలలో పనిచేయు అభ్యర్థులు ప్రొఫారి ఛానల్ ద్వారా దరఖాస్తు చేయాలి

davp 690(363)/73

వర్గీకృత ప్రకటనలు

పెండరు నోటీసు

కాటూరు గ్రామ పంచాయతీ, కృష్ణా జిల్లా.

Roc No 54/74 A 1 తేదీ 21 3.74

ది. 5.4.1974 వ తేదీ సాయంత్రము 3 గంటలవరకు కాటూరు గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారిచే అనుమతి పొందినవారిచేగాని. కాటూరు గ్రామ పంచాయతీకి 1974-75 వ సం॥నకు కావలసిన స్టేషనరీ సామాన్లు అయితములు సప్లయి చేయుటకుగాను సీలు పెండ్లు తీసుకొనబడును. అదేరోజు గం. 3.30 నిముషములకు దాటి చేయబడిన పెండరుద్వారా పనులు మంజూరు తెలుపబడును. నిర్ణయించిన ధరపత్రు చెల్లించి (పెండరు డిపాజిట్లు). రికీదుకు అనుసరించి పెండరు దాఖలు చేయు పక్షమున రికీదుకు అనుసరించి పెండరు అంగీకరించబడవు మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. 1974-75 వ సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుట. పెండరు డిపాజిట్లు. రు. 50/-

(సం) జి. గాదరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
కాటూరు పంచాయతీ.

పెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు తాలూకా, అండవల్లి గ్రామ పంచాయతీకి కావలసిన లైటింగు సామాన్లు (1) 40 Watts స్ట్రాంగ్‌బల్బులు-500 2) 4' ట్యూబు లైట్లు-12 3) No 2 సైజు పీటువుడ్ బెవుర్ బిన్నులు-12 (4) No 3 సైజు పీటువుడ్ బెవుర్ బిన్నులు-12 సప్లయి చేయుటకు వరుసగా రు 150/- 10/- 10/- రు. 10/-ల చొప్పున ధరపత్రాలు చల్లించిన వీలు పెండర్లు ఈ పంచాయతీ కార్యనిర్వాహకాధికారిగారి. వారి అనుమతి పొందిన వారిచేగా. ది 30-3-74 వ తేదీ సాయంకాలము 3-00 గంటలవరకు స్వీకరించబడి హాజరైన పెండరుదార్ల సమక్షములో అదేరోజు 3 30 గంటలకు తెరువబడును. పంచాయతీవారి అంగీకారమునకు లోబడి లోబడు పెండరు ఆమోదించబడును. పెండరు వివరములు, ఇతర వివరములు పంచాయతీ కార్యాలయము పని చేయువేళలయందు తెలుసుకొనవచ్చును.

(సం) టి రామకృష్ణారావు
కార్యనిర్వాహకాధికారి.

18-3-74 అండవల్లి గ్రామ పంచాయతీ

పెండరు నోటీసు

తణుకు పంచాయతీ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసు వారిచే దిగువ పేర్కొనబడిన కృత్రిమ పశు సంపర్క కేంద్రమునకు కావలసిన పరికరములు కొంటలు గాను సీలువేసిన పెండ్లు కొంటపెడుచున్నది.

1. మినీపెప్ అల్సిన్ రిఫ్రిజిరేటర్ చెల్లింపవలసిన పెండరు డిపాజిట్ రు. 100/-
2. లేబరేటరీ మైక్రోస్కోపు చెల్లింపవలసిన పెండరు డిపాజిట్ రు. 50/-

పదరు పెండరు డిపాజిట్లు తణుకు పంచాయతీ సమితి సాధారణ నిధులకు జమ కట్టవలసిన పెండరుతోపాటు జతపరచి పంపవలయును. పెండ్లు ది 30-3-74 తేదీ ఉదయం గం 11.00 లకు ఈ కార్యాలయమునకు అందవలయును. పెండ్లు అదేరోజు మధ్యాహ్నం గం 2 00 లకు తెరువబడును. పెండ్లు ఆమోదించు లేదా నిరాకరించు అధికారులను బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు కలిగి వున్నారు.

(సం) కె. బ్రహ్మేశ్వరరావు,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
పంచాయతీ సమితి తణుకు

కొత్త సైజు పత్రికపై పాఠకుల సమీక్ష

5-4-74 నుంచి 26-4-74 వరకు

వెలువడే నాలుగు సంచికలను సమీక్షించిన పాఠకులకు

రు. 100 బహుమతులు

సైజు మార్పు ఒక విప్లవాత్మక ప్రయోగం. సైజు మార్పుతోపాటు అనేక కొత్త శీర్షికలను కొత్త అలంకరణను ప్రవేశపెట్టాము.

శ్రీరామనవమి సందర్భంగా, శ్రీ రావు ముళి చిత్రంతో, కొత్త సైజులో మూడు సిరీయల్స్, మూడు కథలు, పది సరికొత్త శీర్షికలతో 5-4-74 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక కొత్త పత్రికలా వెలువడింది.

ఎప్రిల్ నెలలో, కొత్తసైజులో వెలువడే 5.4.74, 12.4.74, 19.4.74, 26.4.74 నాలుగు సంచికలను సమీక్షించి మా "అభిప్రాయపేజీ" శీర్షికకు రెండు అరకాపులను మించకుండా వ్రాసిన లేఖలను ఆహ్వానిస్తున్నాము. ఉత్తమ సమీక్షకు మొదటి బహుమతి రు. 50/-లు. రెండవ బహుమతి రు. 25/-లు మూడవ బహుమతి రు 15/-లు బర్లిన బహుమతి రు. 10/-లు ప్రకటిస్తున్నాము

నిబంధనలు

* మీ సమీక్ష కర్మాగదూటంగా సూటిగా వ్రాయాలి.
* 5-4-74 నుంచి 26-4-74 నాలుగు సంచికలపై ఒకే సమీక్ష రెండు అరకాపులకు మించకుండా వ్రాయాలి.
* మీ సమీక్షలను 10-5-74 వ తేదీలోపున కొత్తసైజు పత్రికపై సమీక్ష అభిప్రాయపేజీకి.

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక
పోస్టు బాక్స్ నెం. 712.
విజయవాడ-10 కి చేరునట్లు పంపాలి.

—ఎడిటర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

ప్రకటన

ఇదు మూలముగా ఎల్లరకు తెలియజేయునది దేనగా 1974-75వ సం॥ కాలానికా (అనగా 1-6-74 తేదీ నుండి 31-5-1975 వరకు) శ్రీకాకుళం జిల్లా ఇలాకాలో యున్న ఈ క్రింది షెడ్యూలులో వివరించిన రహదార్లు మరియు భవనముల శాఖకు చెందియున్న పనిరేవుల కాలాకా పనులు నడుపుకొ వాహనములు, పశువులు, ఇంతువులు, బాటసారులు మొదలగు వాటిని రవాణా చేసుకొనే గుత్త అధికారములు బహిరంగముగా ఈ కింద మదహరించిన షెడ్యూలు దాఖలా వేలము వేయబడును వేలమువేయు స్థలము, వేళలు వేలమువేయు అధికార్లు జాబితాలు క్రింద పేదహరించిన షెడ్యూలులో పొందుపరిచడమైనది.

క్రమ సంఖ్య	పేరు	వేలంలో పాల్గొనే ధరావతు	వేలంలో పాల్గొనే ధరావతు	వేలంవేయు స్థలము అధికారి వివరములు	వేలము జరుగు తేది మరియు సమయము
1.	పంకిని పెట్రోలు పంపు	రు 15 000/-	రు. 1 070/-	పంకిని పెట్రోలు పంపు వద్ద రహదార్లు మరియు భవనములశాఖ అసిస్టెంట్ ఇంజనీరు శ్రీకాకుళం.	27-4-1974 10 A. M.
2	కలింగపట్నం పెట్రోలు పంపు	రు. 10 000/-	రు. 540/-	కలింగపట్నం — పెట్రోలు పంపు వద్ద రహదార్లు మరియు భవనములశాఖ అసిస్టెంట్ ఇంజనీరు. శ్రీకాకుళం.	29-4-1974 10 A. M
3.	పిరిడి పెట్రోలు పంపు	రు. 5 000/-	రు. 20/-	పిరిడి — పెట్రోలు పంపు వద్ద రహదార్లు మరియు భవనముల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు. శ్రీకాకుళం.	30-4-1974 10 A. M.
4	పోలీసు కమిటీ ఈదు పురము రోడ్డులో కి. మీ. 23.4 మన్నా పెట్రోలు పంపు	రు 5 000/-	రు. 20/-	పోలీసు కమిటీ ఈదు పురము రోడ్డులో కి. మీ. 23.4 మన్నా పెట్రోలు పంపు వద్ద రహదార్లు మరియు భవనములశాఖ అసిస్టెంట్ ఇంజనీరు. శ్రీకాకుళం.	27-4-1974 10 A. M.

పై వేలములో పాల్గొనువారు ఈ క్రింద జతపర్చబడిన నిబంధనలకు లోబడి ఈ పాటలో పాల్గొనవలెను.

1. పెట్రోలు పంపు అధికారము పొందిన గుత్తదారులు శ్రీకాకుళము రహదార్లు మరియు భవనములశాఖ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి అధికారమునకు లోబడి యుండవలెను. ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారు వరిమైన కారణము చూపకయే ఈ గుత్త భాయపడిన పైనను, రద్దుపరచు అధికారము కలదని పాటదార్లు తెలిసికొనియుండవలెను

2. పెట్రోలు జాతీయము చేయుచోటనూ ఇతరత్రా అవసరము కలిగినను, తగు కారణము చూపకయే ఈ గుత్తదారు అధికారము భాయపడినను, రద్దుపరచుటకు, రహదార్లు మరియు భవనములశాఖ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారికి సర్వాధికారములు కలవు

3. ఈ గుత్త లేక, వేలములో పాల్గొనువారు ధరావత్తు సొమ్మును పాటకు ముందుగా అధికారులకు చెల్లించి రసీదు పొందవలెను, లేనిచో పాటకు అర్హతలేదు. మరియు ఈ ధరావతు సొమ్ము గుత్త అధికారము భాయపడిన పెంటనే భాయపడినవారు మినహాయించి. ఇతరులు పాట అంతమున వాపసుచేయబడును. భాయపడిన గుత్తదారులకు వారి డిపాజిట్టు గుత్తకాలము తరువాత వాపసు చేయబడును.

4. భాయపడిన గుత్తదారు, గుత్త సొమ్ము యావత్తు పూర్తిగా వెంటనే చెల్లించి రసీదుపొందవలెను. వాయిదాల పద్ధతి ఏర్పాటు చేయబడును. గుత్త భాయపడిన మరుదినమే ఆ గుత్తదారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయములో హామీ ఎగ్రిమెంటులో పంతకము చేసి ఆ ఎగ్రిమెంటు రిజిష్టరు చేయించుకొని యుండవలెను. లేనిచో వేలము, వారి పేరున, రద్దుపరచి కట్టిన ధరావత్తు సొమ్ము తిరిగి వాపసుచేయబడదు.

5. గుత్తదారు పై విధముగా గుత్తసొమ్ము పూర్తిగా చెల్లించక, ఎగ్రిమెంటు వ్రాయక, రిజిష్టరు చేయించకయున్నచో, పరిపక్వపుపు అర్హత కోల్పోవును అట్టి గుత్తదారు అధికారము రద్దుగునని తెలియవలెను.

6. ఈ గుత్త విషయములోనున్న ఎట్టి వివాదమైననూ, పరిస్థారములలో నైననూ, ఎట్టి పరిస్థితులలో నైననూ, ప్రభుత్వాధికారియైన, రహదార్లు మరియు భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారు తీర్పునకుగాని. అధికారమునకుగాని లోబడి గుత్తదార్లు, ఈ పాటలో పాల్గొనవలెను. ఎట్టి పరిస్థితులలోనైననూ భాయపడిన గుత్త సొమ్మును తగ్గించు అవకాశములేదు.

ఎగ్జిక్యూటివు ఇంజనీరు,
రహదార్లు మరియు భవనములశాఖ. శ్రీకాకుళము.

అనకాపల్లిలో బెల్లం నిల్వల తరలింపు

వర్తకులతో రాష్ట్ర ఉన్నతాధికారి చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, మార్చి 25— బెల్లం నిల్వల సమస్యను పరిశీలించడానికి రాష్ట్ర ఆహార, వ్యవసాయశాఖ ఉప కార్యదర్శి శ్రీ ఎస్. పెదాలు మొన్న అనకాపల్లి వచ్చారు.

ఆయన వర్తకుల ప్రతినిధులతోను, అధికారులతోను సంప్రదింపులు జరిపారు

వర్తకుల సంఘం కార్యదర్శి శ్రీ కె. వి. వి. సూర్యరాజు అందించిన ప్రకారం 2000 వ్యాగన్‌లకు పట్టబోయే బెల్లం అనకాపల్లిలో నిల్వ వుండిపోయింది. దాని విలువ ఆరు కోట్ల రూపాయలు.

వర్తకులే వ్యాగన్ల కుప్పయి జరగకపోతే పరిస్థితి విషమించగలదని రాష్ట్ర ఉన్నతాధికారికి వివరించారు.

అనకాపల్లిలో బెల్లం నిల్వల సమస్య పరిష్కారానికి పార్లమెంటు సభ్యులు శ్రీమద్దు సుబ్బయ్య, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య కొంతకాలం క్రితం ఢిల్లీ, హైదరాబాదులలో రైల్వే, ఇతర శాఖల వున్నతాధికారులతో సంప్రతింపులు జరిపారు.

దక్షిణమధ్య రైల్వే మార్కెటింగ్, సేల్స్ విభాగం సూపరింటెండెంట్ శ్రీ ఎ. నర్సింహారావు అనకాపల్లి సందర్శించి. ఒపెన్ వ్యాగన్‌లలో బెల్లం రవాణాకు సమ్మతించారని వర్తకులను కోరారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. జయధీరరెడ్డి కూడా ఇటీవల అనకాపల్లి సందర్శించి, బెల్లం నిల్వల సమస్యను పరిశీలించారు.

మూడు ముఖ్యమైన కేంద్రాలకు వెళ్లి పరిశీలించడంగా స్పెషల్ గేర్డ్సు వేయాలని వర్తక సంఘం ప్రతినిధులు శ్రీ జి. రంగారావు, శ్రీ సూరరాజు జిల్లా కలెక్టరును కోరారు.

21 ఒపెన్ వ్యాగన్‌ల స్పెషల్ మొన్న అనకాపల్లి నుంచి రాయపూర్‌కు వెళ్ళింది.

సాంఘిక సంక్షేమ పథకాల అమలు సమీక్షకు సంఘాలు

హైదరాబాదు, మార్చి 25— రాష్ట్రపు సాంఘిక సంక్షేమ పథకాల అమలును పరిశీలించి సమన్వయానికి ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం రెండు సంఘాలను నియమించింది.

మొదటి సంఘానికి కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ అయ్యన్న అధ్యక్షుడు. శ్రీ జి. కోటయ్య, శ్రీ ఎం శేషన్న, శ్రీ లక్ష్మీనారాయణ (ఆంధ్ర ఎస్. సీ. ఎస్. టి. ఎస్. ఎస్. ఎస్

భద్రాచల క్షేత్రం

శ్రీరామనవమి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవములు

ది. 24-3-1974 నుండి ది. 6-4-1974 వరకు వైభవముగా జరుగనున్నవి.

ది 1-4-74 సోమవారము మధ్యాహ్నం 10-30 గంటల నుండి 12-30 గంటల వరకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణము విజయవాడ – ఆల్ ఇండియా రేడియోవారి సౌజన్యమున కళ్యాణ మంత్రములతో ప్రత్యేక వ్యాఖ్యానము తిలకించబడును.

భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

మాతన్ – రు. 616/-లకు కళ్యాణం టికెట్లు కొన్న వారికి అదనపు వసతి సౌకర్యములు, కళ్యాణం టికెట్లు ప్రత్యేక స్థలము ఏర్పాటు చేయబడును. మూలవరుల దర్శనమునకు కూడ ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయబడును.

సం॥ అల్లూరి మూర్తిరాజు, చైర్మన్ & ట్రస్టు బోర్డు మెంబర్లు.

సం॥ వి. నాగిరెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ & ఆనరరీ కార్యదర్శి.

వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్థమా, సరములు బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్.వి. రాజన్ గారు (ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహవచ్చలు, పవాదేహం, ఆస్థమా, దగ్గు, రొమ్ముకాసం, సరములు బలహీనత, రాత బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించే వేళలు: ఉ॥ 8 నుండి 12, సా॥ 2 నుండి 4 వరకు. సంప్రదింపునకు ఫీజు రు. 3-00.

ప్రతి నెల	బసచేసే ప్రదేశము
26	ఒంగోలు–హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు–శ్రీ కోమల లాడ్జి, జి. జి. పేట.
28	తిరుపతి–హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ దగ్గర.
29	చిత్తూరు–ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI,
PALANI-624601, Tamil Nadu.

చిట్టంపూడి పంచాయతీ సమితి కార్యాలయము
చిట్ టెండరు నోటీసు

చిట్టంపూడి పంచాయతీ సమితి వి. డి. ఓ గారిచే ఈ దిగువ సదహరించిన [illegible] పై కిళ్ళు వస్త్రము చేయుటకుగాను, పేరువేసిన టెండర్లు కోరబడుచున్నవి. [illegible] రు. 5/- చొప్పున చిట్టంపూడి సమితి పాలన [illegible] పదరు రశీదుమ ఇతరతరవలయును.

షెడ్యూలు

	కట్టబడిన టెండరు డిపాజిట్లు	
[illegible] ప్లాంటు, తదితర ఎక్విప్‌మెంట్‌లో కవరు లేకుండా	6 (ఆరు)	రూ. 150/-
5 22 అంగుళ పెట్రోల్ స్టాండు. కాయిల్. బ్యాటరీ, పుల్ 7 రకాలు. పీటు. బెల్ వగైరా	5 (ఐదు)	150/-

టెండర్లు 30-3-74 తేదీలోగా ఈ కార్యాలయమునకు అందవలయును. అదేరోజు సాయంత్రం గం. 4.00 లకు వి. డి. ఓ గారిచే టెండరు తెరువబడును. అర్హత ఇచ్చిన ఏడు దినములలో చిట్టంపూడిలో పని కార్యాలయములో అందచేయవలయును.

టెండరు ఆమోదించుట లేదా నిరాకరించుటలో వి. డి. ఓ గారికి పూర్తి అధికారము కలదు.

(సం) కె. పి. గురువాచార్యులు,
డాక్టు డెవలప్‌మెంటు ఆఫీసరు.

పాపులర్ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతి పొందగలరు



మొదటి బహుమతి: రు. 1,000/- నగదు రెండవ బహుమతి: రు. 500/- నగదు మూడవ బహుమతి: (30) నేషనల్ డిలక్స్ కి ట్యాండ్ అల్‌పర్ట్ ట్రాన్సిస్టర్ల వరకు: రు. 280/-

మీరు చేయవలసినది?

6 (ఆరు) నుంచి 21 (ఇరవై ఒకటి) వరకుగల అంకెలను నలుపుగా, అడ్డంగా, అంకెమాలగా ఎటువంటి మొత్తం 54 (డెబ్బై నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి వాడి పై గళులను పూరించవలెను.

ఎంట్రీస్ ఫీజు – ఎంట్రీ ఫీజు లేదు

ఇది ఒక సేల్స్ ప్రొమోషన్ పబ్లిసిటీ పోటీ మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ: 11-4-74 ఫలితం తేదీ: 12-4-74

సహాయము కొరకు 63 మిత్రులకు సమానం.

9	19	8	22
12	18	13	15
21	7	20	10
16	14	11	11

హెచ్చరిక సంకేతములు: (1) ఎంట్రీలు పంపుటకు చాదస్తానికి ఉపయోగించవలెను. (2) సవరణలు విడిగుగల ఎంట్రీలు అంగీకరించబడవు. (3) ప్రమోషన్ తీర్పునకు భంగమగును. ఈ పోటీ నిష్పక్షపాతముగా ఇది ఒక ముఖ్య విషయమైనది. (4) ఎంట్రీలయొక్క నకలును మా ఆఫీసులో నిలువ భద్రపరచితే సరిపోవును. అవి తిరిగి పంపబడవు. (5) మొదట బహుమతి ఆఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా పూర్తిగల ఎంట్రీకి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి: పైన తెలుపబడిన పూర్తి సరియైన వరుసలలో పూర్తి చేసిన వారికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి: (50) మా ఆఫీషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసలోని వారు సంతృప్తికరముగా పూర్తి ఎంట్రీలను ఇవ్వబడును. (8) గెలుచుకొన్న వారికి బహుమతులు పంపబడును పోస్టేజీ, ప్యాకింగ్ ఖర్చులు అందుకున్న ధరలు ఇవ్వబడవు. (9) ఏ వరుసలో మతి గెలుచుకొన్న వారు కూడా పైన తెల్పిన అన్నిటిలో కూడా క్రమపద్ధతి తప్పకుండా పాటించి మరియు మా నిబంధనలకు, ఎంట్రీలకు కట్టుబడి వారి (10) ఎలిమినేషన్ కొందరుకు 45 పైసల పోస్టేజి స్టాంపులు పంపవలెను. (11) అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో సరియైనదిగా వ్రాయవలెను (12) కటింగులు లేక నిబంధనల పాటించి తప్పుగా ఉన్నచో ఉపయోగం లేదు. (13) ఒక పేరుకు ఒక ఎంట్రీ మాత్రమే పంపగలరు (14) నిబంధనలన్నీ ఫీల్డ్ కొట్టుకొని పని స్థిరంగా పనిచేయును.

షాన్ ఎంటర్‌ప్రైజెస్

అవుట్‌రాడ్ వైన్స్, కింగ్స్ వే. ఢిల్లీ-110009

చిట్ టెండరు నోటీసు

నెం. 8267/పి. 5/73.

ఈ దిగువ ఉపహరించబడిన పనులలో పాల సేకరణ కేంద్రముల నుండి పాలను రవాణా చేయుటకు పీటు వేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	మార్గము	రాను పోను మార్గము ఒక ట్రిప్పునకు దూరము కిలో మీటరు
1	విజయవాడ–తెనాలి	102.6 కి. మీ.
2.	జగ్గయ్యపేట–పిడుపర్రు	76.8 కి. మీ.
4.	పూలపూడి–కొల్లూరు	77.5 కి. మీ.

షరతులు: ధరావతు సొమ్ము కట్టని టెండర్లు అంగీకరించబడవు. మరియు దానిని సరిచేసిన పిదపనే చేయబడును.

టెండరు ఫారములు, షెడ్యూలు జనరల్ మేనేజరు, సంయుక్త పాల సరఫరా సంఘము, విజయవాడవారి ఆఫీసులో రు. 3-15 అక్షరాల అయిదు రూపాయల నగదుగాను పైనకు పేర్కొనబడిన చిరునామాకు చెల్లించి పొందవలయును. టెండరు ఫారములు పూర్తిచేసినదీ పీటులేసు. మరియు దాని కొరకు చెల్లించబడిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. టెండరు ఫారముతోపాటు– 1. రు. 1,000 అక్షరాలా వెయ్యి రూపాయలు మొత్తం ప్రస్తుత్ల అకౌంటులో రిజిస్టర్డ్ డిపాజిట్ క్రింద జమచేసిన చలాను. 2. బాంక్వెస్ట్ సరి సర్టిఫికేట్. 3 ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సరి సర్టిఫికెట్టును జతపరచవలెను.

టెండరులను ఎట్టి కారణములు తెలుపకయే రద్దుచేయుటకుగాని, అమ్ము గడువును అందుకొను గడువును, తొలగించుటకు నిర్ణయించిన గడువులనుగాని, మరల పొడగించుటకు ప్రకటింపకయే పొడిగించుటకు జనరల్ మేనేజరు పర్యవేక్షకులు కలిగియున్నారు.

1. టెండరు ఫారములు అమ్ము గడువు తేది 10-4-74 సా. 4.00 గం. వరకు
2. పీటులేసిన టెండర్లు అందుకొను గడువు తే 11-4-74 సా. 3-30 గం. వరకు
3. టెండరు తెరుచుటకు గడువు తే 11-4-74 సా 4.00 గం. వరకు

(సం) కె. రామకృష్ణారావు,
జనరల్ మేనేజరు.
పాల పొడి కర్మాగారము, విజయవాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

చీఫ్ ఇంజనీరు వారి కార్యాలయము, హైదరాబాద్ – 500004

చిట్ టెండరు నోటీసు

నెం. 1113685/T1/T,A1-74-1 Dt. 10-2-74

ఈ క్రింద సదహరించిన పనులకు పీటువేసిన టెండర్లు మొదటి తరగతిలో రిజిష్టరైన కంట్రాక్టర్లవద్ద నుండి, పేరుపొందిన పనులుండియు మరియు చీఫ్ ఇంజనీరు వారి అనుమతి పొందిన కంట్రాక్టర్లు వద్దనుండియు, చీఫ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. రహదార్లు మరియు భవనముల శాఖ వారిచే ది. 16-5-74 తేదీ మధ్యాహ్నం గం. 3-00 ల వరకు తీసికొనబడును. అదేరోజు మధ్యాహ్నం గం. 3-30 నిలకు టెండర్లు తెరువబడును.

పనుల నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరు	పెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయుకాలం
1.	కరీంనగర్–కమలాపూరు మధ్య పల్లి రోడ్డులో 13 వ మైలున హార్డ్ సర్ఫేస్ పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణము	రు. 62,500/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ & బి కడప	రు. 103/-	2 సంవత్సరాలు

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు చీఫ్ ఇంజనీరు. పి.డబ్ల్యు.డి. ఆర్ & బి హైద్రాబాద్ వారికి. టెండరు ఫారముల ఖరీదు "పి.డబ్ల్యు. III డి. ఆర్." ఖాతాకు పైన చూపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేర చెల్లించిన చలానాతో మరియు పైన చూపబడిన పనులకు కంట్రాక్టర్లుగా రిజిష్టరయినట్లు ధృవపత్రము జతపరచి ది. 16-4-74 తేదీ మధ్యాహ్నము గం. 5-00 లోపుగా చేరునట్లు ఎఱవలెను.

టెండరు ఫారములు ది. 22-3-74 నుండి 28-3-74 వరకు చీఫ్ ఇంజనీరు ఆర్ & బి వారి కార్యాలయములో ఆఫీసు నిర్వేళయు సమయములో ఇవ్వబడును. టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు. టెండరు ఫారములు పోస్టుద్వారా పంపబడవు.

ఏ ఒక్క టెండరు లేక అన్ని టెండర్లు ఏ కారణము తెలుపకుండా తిరస్కరించు అధికారము చీఫ్ ఇంజనీరు వారు కలిగియున్నారు.

కె. కృష్ణమోహన్‌రావు
చీఫ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. ఆర్ & బి
హైదరాబాద్.

పౌర్నూరు మునిసిపాలిటీ
నోటిఫికేషను

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 81 సెక్షను క్రింద ఈ దిగువ పెడ్యూలులో తెలియజేయబడిన పౌర్నూరు మునిసిపల్ పరిహద్దులలోని వాహనములు మరియు జంతువులపై సవరించిన పన్నులను ది. 1-4-1974 నుండి విధించుటకు పౌర్నూరు పురపాలక సంఘమువారు ది 21-3-1974 తేదీగల 327 నెంబరు తీర్మానములో ఖాయపరచినారు ఇందుమూలముగా తెలియపర్చబడినది.

వ.నెం.	వివరము	సంవత్సరం పన్ను ప్రస్తుతపు పన్ను	సంవత్సరం పన్ను ది 1-4-74 నుండి విధించవలసిన పన్ను
	A షెడ్యూలు		
1.	స్ప్రింగులతో నాలుగు చక్రముల వాహనము లేక ఇంధన పరికరములతో స్ప్రింగు మాదిరి పనిచేసే ఒంటి లేక ఎక్కువ ఇంతువులు లాగు ప్రతి ఒక దానికి	రు. 30/-	ప్రయాణీకులు రు. 60/- టాక్సీ రు. 40/-
2 ఎ.	స్ప్రింగులతో రెండు చక్రముల వాహనము లేక ఇంధన పరికరములతో స్ప్రింగు మాదిరి పనిచేసే ఒకటి లేక ఎక్కువ ఇంతువులతో లాగు ప్రతి ఒక దానికి	రు. 10/-	ప్రయాణీకులు రు. 10/- టాక్సీ రు. 12/-
(b)	రెండు లేక ఎక్కువ ఇంతువులచే లాగబడు బండి 1 కి	రు. 6/-	ప్రయాణీకులు రు. 8/- టాక్సీ : రు. 10/-
(c)	ఒక ఇంతువుచే లాగబడు బండి 1 కి	రు. 2/-	ప్రయాణీకులు రు. 6/- టాక్సీ : రు. 8/-
3.	జాపందుచే జాపంగా ఇరువులచే నడిపబడు సైకిళ్ళు ప్రతి సైకిలు రిక్షా 1 కి	రు. 10/-	టాక్సీ : రు. 12/-
4	ప్రతి ఒక సైకిలు	రు. 4/-	టాక్సీ : రు. 6/-
5.	పిల్లల పెడాలును లేక గొలుసు కాపలు వంటి స్ప్రింగులతో గాని లేక స్ప్రింగులాగ ఉపయోగపడు ఇంధన పరికరములు గల ఇతర వాహనము ఒకటి	రు. 5/-	ప్రయాణీకులు రు. 6/- టాక్సీ : రు. 8/-
	B షెడ్యూలు		
1.	ప్రతి ఒక ఎడ్లబండికు	రు. 24/-	రు. 24/-
2.	ప్రతి ఒక ఒంటెకు	రు. 12/-	రు. 12/-
3.	ప్రతి ఒక గాడిదకు	రు. 0-50	రు. 1/-
4.	ప్రతి ఒక పందికి	రు. 0-50	రు. 1/-
5.	ప్రతి ఒక మేకకు	రు. 0-50	రు. 1/-
6	ప్రతి ఒక కుక్కకు	రు. 0-50	రు. 1/-

మార్చి ప్రతి వాహనము బండిపై ఇంతువునకు ఒక్కింటికి రు. 0-25 పై పన్ను సంబంధించిన ఫీజు వసూలు చేయబడును.

(సం) ఎస్. పి. సాంబశివనాయుడు
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు
పౌర్నూరు మునిసిపాలిటీ

శ్రద్ధాంజలి

శ్రీమతి సరోజినీదేవి M.Phil

నిత్యం నిన్నే తలుస్తూ
నీ కోసం పరితపించే
నీ అమ్మా, నాన్న లిద్దరినీ అనాథ చేసి వెళ్ళావా
గతించి గడువెళ్ళు వత్సరమైనా
నీవు లేనిలోటు నిలిచింది మాలో.

నీ అత్మశాంతికై
చెల్లెండ్రూ, తమ్ముళ్ళూ.

మార్చి 30 విడుదల!

కలెక్టరు కార్యాలయము
విశాఖపట్టణం

వేలంనోటీసు–రద్దుచేయుట

నె. నెం. 93/74 ది. తేది 21-3-74

విశాఖపట్టణం పీటు ప్లాంటు కొరకు సేకరించిన భూములలో వున్న చెట్ల వేలము చెయుట నిమిత్తమై 28-2-1974 తేదీన వేలం వేయుటకు నిర్ణయించి 30-3-1974 తేదీగల వేలం నోటీసు ద్వారా తెలియపర్చబడినది ఇప్పుడు అది రద్దుచేసినట్లుగా ఇందుమూలముగా తెలియపర్చబడినది.

[సం] కె. జయభారతరెడ్డి
కలెక్టర్, విశాఖపట్టణం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

మానరింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, నెల్లూరు వర్కులు నెల్లూరు.

టెలిఫోను నెంబరు: 1035

సవరణ నోటీసు

నెంబరు 11422/D1/72
తేది 17-3-74

చిట్ టెండరు నోటీసు నెంబరు 12/73-74 తేది 11-12-73 మరియు సవరణ నోటీసు నెంబరు 11422/D1/72 తేది 7-1-74 & 11422/D1/72 తేది 7-2-74లు గాను సవరణ.

పైన ఉపహరించిన టెండరు నోటీసులో కనపరచిన క్రింది పనులకు టెండర్లు తీసికొనబడు గడువు తేది 29-3-74 నుండి 30-4-74 తేదీకి పొడిగించబడినది.

1. నెల్లూరులో కోర్టు భవనము నిర్మించుట.
2. మదనపల్లిలో సబ్ కోర్టు భవనము నిర్మించుట.

టెండరు పెడ్యూలుకొరకు దరఖాస్తులు తేది 17-4-74 పాయింత్రం 5-00 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో తీసికొనవలెను. పదవ టెండరు పెడ్యూలులు తేది 22-4-74 నుండి 24-4-74 వరకు ఆఫీసు పని చేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము నుండి పొందవచ్చును.

మరా: ఇతర వివరములలో ఎలాంటి మార్పులు లేవు.

సయ్యద్ బాబ్‌షా మొహియుద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రణాళికలు, రహదార్లు మరియు భవనముల శాఖ, నెల్లూరు వర్కులు, నెల్లూరు

ప్రశస్తంగా పనిచేయటానికి ప్రథమ స్థానం పొందినది ఎన్నుకొండి

టెక్స్‌మో



TEXMO

మోటార్ పంపుసెట్లు మోనోబ్లాక్ సెట్లు

టెక్స్‌మో ఇండస్ట్రీస్

జ్ఞానాంబికా మిల్స్ పోస్టు, కోయంబత్తూరు

బ్రాంచి ఆఫీసు: 4-3-129, హిల్స్ స్ట్రీట్, సికిందరాబాద్

ఆఫీస్ ఆఫ్ దిసూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. ఇరిగేషన్ సర్కిల్, హైద్రాబాద్ (ఆం. ప్ర.)

నెం. 10678 తేది 18-1-1974 క్రింద జారీచేయబడిన టెండరు నోటీసు నెం. టి యస్/హెచ్/8/1973-74కు మరియు నెం. 10941 తేది 23-1-1974 మరియు నెం. 12145 తేది 21-2-1974 క్రింద జారీచేయబడిన టెండరు నోటీసు నెం. టియస్/8/1973-74లకు పొడిగింపు.

పనులయొక్క పేరు:–1) హైద్రాబాద్ జిల్లా, వికారాబాద్ తాలూకా పర్వుర్ పల్లి వ్రాజెక్టు నిర్మించుట.

2) మహబూబ్‌నగర్ జిల్లా, కొల్లాపూర్ తాలూకా చంద్రపాడ్ గ్రామములోని చెరువు చెరువు యొక్క ఎత్తుగడ చేయుట.

3) వరంగల్ జిల్లా, మంథని తాలూకా, పర్వపెంగండ్ల గ్రామము సమీపములోని గుర్రంపోడు వాగుపై ఆనకట్టు నిర్మించుట.

పైన తెలియపర్చిన మూడు పనులకు– టెండరుకు దరఖాస్తులు తీసుకొనే తేది టెండరు నాన్యువింగ్ ఆఫ్‌కం తేది టెండర్లు తీసుకొను తేదీలు దిగువ తెలియపరిచిన విధంగా పొడిగించబడినవి.

1. టెండరు పెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరుతేది 11-4-1974
2. టెండరు పెడ్యూళ్ళు జారీచేయు కాలము 17-4-1974 నుండి 19-4-1974 వరకు
3. టెండరు తీసుకొనుటకు ఆఖరు తేది 24-4-1974

నెం. 10678 తేది 18-1-1974 క్రింద జారీచేయబడిన టెండరు నోటీసు నెం. TS/II/8/1973-74 మరియు నెం. 10941 తేది 23-1-1974 క్రింద జారీచేయబడిన టెండరు నోటీసు నెం TS/9/1973-74 యొక్క ఇతర వివరములలో మార్పులేదు.

(యం. యస్. రామాచారి)
సూపరింటెండింగ్ ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. ఇరిగేషన్ సర్కిల్,
హైదరాబాద్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10

Editor : Narla Venkateswara Rao

పెళ్ళి

"సాలంకృత కన్యాదాను అహం కరిష్యే!..."

ఆడపిల్లలుగల ప్రతి తండ్రికూడా, తాను ఆ మాట అనగల పుణ్య క్షణం కోసం ఎదురు చూస్తుంటాడు. సంతోషంతో - భయంతో! భయమెందు కంటారా? బంగారం మొదలు అన్ని వస్తువుల ధరలు అవ్వాయి చుక్కలలాగా పెరిగిపోతున్న ఈ రోజుల్లో పిల్ల పెళ్ళి. అంటే సామాన్యమా? పిల్లకు నగలు, వరునికి కట్నం, బంధువులకు లాంఛనాలు, చుట్టప్రక్కలకు భోజనాలు–వేలమీద ఖర్చు! ఖర్చుకోసం నేటినుంచి జాగ్రత్తపడితే, భయం లేకుండా, ఆ వివాహ సమయం సంతోషమయంగా సాగిపోతుంది. ఇందుకు ఒకే ఒక్క మార్గం పెళ్ళి ఎండోమెంట్ పట్టా! తక్షణం తీసుకోండి-నిర్భయంగా ఉండండి!

జీవిత భీమాకు ప్రతి మరొకటిలేదు

EP LIC-6-73